315680

Reg. No. 1118 విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Wednesday, 14-7-43 No. 88

పస్తన్నావుండి స్వేచ్ఛకోరుతారు

బానిసలై విందు గుడువరు

అన్నింటికీ ఉత్తమమైన స్వేచ్ఛ స్వేచ్ఛగా వర్తించటమే!

పెరల్ బక్

ప్రపంచప్రఖ్యాతిగల రచయిత్రి పెరల్ బక్ గారు అమెరికా 'న్యూయార్క్ టైమ్సు' పత్రికలో ఈక్రిందివ్యాసం వ్రాసిరి.

ఎంతపెద్ద పొరబాటువైనా, సవరించుకొని సరిచేసుకొనే తుణం ఒకటి వస్తుంది. ప్రస్తుతం మన మల్లాంటి తుణానికి వచ్చాం. గతానికి వర్తమానాన్ని అన్వయించుకొని, మన యుద్ధాశయాల్లో మన మెంతవరకూ విఫలులమైంది తెలుసుకోవచ్చు. చక్కు స్వాతంత్ర్యాలలో తప్ప, యుద్ధాశయాలు స్వయంగా నిరసించబడలేదని అన్న గడ్డు ప్రశ్నకు సమాధానం చెప్పటం కష్టం. అట్లాంటికో ఛార్టరు బక్క బలోపాఖండానికే తప్ప ఇతరఖండాలకు వర్తించదని చర్చిల్ ప్రధాని చెప్పటంవల్ల అది అంతే మన లక్ష్యంలోకి రాదగింది కాదు.

ఇక వైస్ ప్రెసిడెంటు వాలేస్‌కు తగిన అధికారం లేదు. కాబట్టి అతడు చెప్పే మాటలు, చేసే చేతలు పరస్పర విరుద్ధంగా ఉండటంచేతగాని, మాటలు కార్యరూపం దాల్చకపోవటంవల్లగాని ఆయన ప్రకటనలూ పట్టించుకోదగినవి కావు. ఇక ప్రాపంచిక యుద్ధాశయాలనుగూర్చి ఎవరన్నా చెప్పినమాటలు గౌరవించాలంటే అది ఒక్క రూజ్వెల్టు అధ్యక్షుని వాక్కులే.

పంచమ స్వాతంత్ర్యం?

కాసాబ్లాంకా సమావేశానంతరం చర్చిల్, రూజ్వెల్టూ, ఐరోపా, జపానులపై ఒకేసారి యుద్ధం సాగిస్తామని అన్నారు. అవి యుద్ధాశయాలు అని ఎల్లా అంటాం? సుస్థిరమైన శాంతిస్థాపనకు సైనికవిజయం ఒక సోపానం మాత్రమే.

ఏతావతా మనకు మిగిలిన యుద్ధాశయాలు రూజ్వెల్టుయొక్క నాల్గు స్వాతంత్ర్యాలు, వాక్స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యం, సర్వభయత్వం? లేమి అనేదిలేకుండా చెయ్యటం అనేవి శాంతిదినాల్లో సాధించదగినవి. ప్రపంచంలో అన్నిభాగాల్లోనూ మనం నీతి కోసమే పోరాడుతూంటే, అంటే ఇప్పుడు స్వాతంత్ర్యంలేనివాళ్లకుగూడా స్వాతంత్ర్యం ఇప్పించాలి. అంటే స్వేచ్ఛగా ఉండేందుకుండే స్వాతంత్ర్యంకోసం పోరాడాలి. ఈ సంగతిని నిరూపించినవాడు ఒక భారతీయుడు. అతడే గాంధి. ప్రజలకు స్వాతంత్ర్యం కావాలనీ, సమత్వం ఉండాలనీ అధికారరీత్యా బహిరంగంగా చాటుకున్న దేశం ఒక్క చైనాయే నాకు కనిపిస్తోంది.

ఈ ప్రాథమికసమత్వం లేకపోతే మిగతా నాల్గు స్వాతంత్ర్యాలూ సాధించలేము.

నిరంకుశులైనా, ప్రజా శ్రేయోభిలాషి అయిన వాడి క్రిందైనా ఈ నాల్గు స్వాతంత్ర్యాలుఉంటయ్. ప్రజాశ్రేయోభిలాషి కాకపోతే ప్రజలకు రక్షణ స్వాతంత్ర్యమే అవుతుంది. ఈ యుద్ధం ఆ స్వాతంత్ర్యంకోసమే జరుగుతోంది. అంకులోని మిగతా స్వాతంత్ర్యాలు లేకమైయున్నయ్. యుద్ధం చెయ్యటం ధర్మసంస్థాపనార్థమైనా కావాలి. లేకపోతే అది మహాపరాధమే అవుతుంది. మధ్యగుటలేదు' అని తానే అనే ఆంగ్లోయుడు చెప్పాడు. ఇప్పటి యుద్ధం ధర్మసంస్థాపనార్థంకోసం కాదు. అది మహాపరాధం.

ప్రస్తుత సంగ్రామంలో మనకు సంప్రదాయ సిద్ధంగా వచ్చే స్వాతంత్ర్యాన్ని కాలదన్నాం. లోగడ పిలిప్పీనులకు స్వాతంత్ర్యం ఇస్తామన్నాం. అది జరిగినంతవరకు మనకు బాగానే జరిగింది. చైనా మనతో సమాన హోదాగల రాజ్యం గాదు గా! అందువల్ల బలం పడిపోయినప్పుడు మనం ఇతరులచుట్టూ ఆశపోం. ఇండియాలో క్రిప్సు రాయబారం విఫలమైనప్పుడు గూడా మనం చప్పుడు గాకుండా ఉండిపోయాం. ఈ రెండు సంఘటనలు 1942 ఏప్రిల్ మాసంలోనే సంభవించినవి. మన మౌనంవల్ల ఈ యుద్ధం కొందరు ప్రజల స్వాతంత్ర్యాలకే జరుగుతోందనీ, అందరికోసంగాదనీ అర్థాంతరీకారంగా చూపించాం. అంతేగాక మూలవిరాట్టైన స్వాతంత్ర్యం ఆరాధనకోసంగాక, చిల్లరదేవుళ్లైన వాళ్ల స్వాతంత్ర్యాలకోసం మన లక్ష్యాన్ని రాంగీ దింపాం అన్నట్లూ, అస్పష్టమయిన యుద్ధంయొక్క పరమార్థం ఏమంటే మనం తలయించాం!

చైనా, ఇండియాల జవాబు ప్రపంచమంతట్లో సరం. స్వాతంత్ర్యం మా వద్ద జీవితపరమాణిగా పెట్టుకొనిగాక, బ్రిటిషువారిని మనకెత్తిన పెట్టుకోవటానికే మనం ఈ యుద్ధం వాళ్లకోసం చేసిపెడుతున్నామనే నిర్ధారణకు వాళ్లు వచ్చారు.

ఈ నిర్ణయానికి మూడుకారణాలున్నాయ్: యుద్ధంలో ఆంగ్లో-అమెరికన్ పద్ధతి చర్చిలు ప్రభుత్వ ప్రకటనలు, మనమౌనం, నేను చైనా, ఇండియా ప్రజలనే అంటున్నాను. కాని ఆసియావాసులంతానూ ఆఫ్రికా ప్రజలుగూడా ఇల్లాగే అనుకుంటున్నారంటే ఏమాత్రం సందేహం లేదు. ఈ నిర్ణయం వారి భవిష్యత్కర్తవ్యంలో ప్రతిఫలిస్తుంది. దీన్ని మార్చటానికి అనుకూలమైన వాతావరణం కలిగించకపోతే తప్ప

సింహావలోకనం:

అసలు విషయాలు ఒకసారి చర్చిద్దాం. జపాను సింగపూరునూ, తూర్పు ఇండియా దీవులను ఎదుర్కొనకపూర్వం వాటిని రక్షించటానికి తాను సంసిద్ధుడనని చాంగ్-కై-షేక్ ప్రకటించాడు. గాని, ఆమాట మనం విన్నట్లు పాటించలేదు. మన మంతా మనసర్వాన్ని ఏకత్రుపైన జపానుపై ప్రయోగించాలి. అని చాంగ్ కైషేక్ పెరల్ హార్బరుపై జపాను దండెత్తిన రోజున చెప్పాడు. ఇక చైనా అయితే చైనాతో మనం సమదృష్టికలిగి వున్నామా?

తమ రక్షణకు అవసరమైన భాగాన్నయినా తమకళం చెయ్యాలని చైనా అడిగితే మనం వారిమాటను పెడచెవిని పెడితిమే! ఆ విధంగా వారికోర్కె ప్రకారం బర్మాలోకి వస్తే ఆ దేశాన్ని వారు రక్షించియుండేవారేమో!

కొన్ని వారాలపాటు చైనాసేనలు సరిహద్దులో ఉత్తరువుకోసం వేచివున్నాయి. రంగూనుపతనం అయ్యాక లోపలికి రావటానికి వాళ్లకు అనుమతి వచ్చింది. మిత్రసేనలు అదేపనిగా చెనకంజ వేసినయ్. పక్షాలలాంటి మాడు చైనా డివిజనులు హతమైపోయినయ్. వారిలో తమసేనానాల్లో ఒకడు గతించాడు. దీనికి కారణము అప్పటికి కోల్పోయినయుద్ధములో దిగి చేతులు కాల్చుకోవటమైంది. వాళ్ల అతీ గతీ విచారించినవాళ్లు లేరు.

చైనా విచేకోదయము

మన యుద్ధాశయాల విఫలతవల్ల ఏదేశం కన్నాగాని చైనా హెచ్చు నష్టపోయింది. బర్మాపతనంతో చైనా అధఃపతనమయింది. చైనా అడిగినదాంట్లో నూటికి మూడువంతులకు తక్కువ మాత్రమే అరువు కవులు చట్టము ప్రకారము మనము అందజెయ్యగలిగాము. సత్యాన్నెంచుకు మరుసు పరిస్థితులూ? మనము నెలకు 5,000 విమానాలు నిర్మిస్తున్నాము. చైనాకు ఉన్న విమానాలు వెయ్యికి తక్కువే! మనము పంపగలిగినప్పుడు కూడా పంపలేదు. చైనాకు అంపవలసిన వాటిని ఇండియాలోనే అట్టిపెట్టినాము. చైనాకు వెళ్లినవాటిని పైలెట్ ఈజిప్టుముఖం పట్టించాం. రష్యాకు పంపిన విమానాలుగూడా పిస్లాండుకు మరలించాం.

చైనాకుత్తుక బిగుస్తోంది

చైనాకుత్తుకకు ఉచ్చు బిగుస్తోంది. రహదార్లకోసం వినియోగించే విమానాలవల్లే

(4..వ పేజి చూడుడు)

రాజకీయ ఖైదీలను వదలవలెను

రాజ్యాంగ సమస్యను పరిష్కరించుటకు నూతనవిధాన మవసరము

బ్రిటిషు క్రైస్తవ మిషనరీల ప్రకటన

బొంబాయి, జూలై 13.—

భారతరాజ్యాంగ సమస్యను పరిష్కరించుటకు రాజకీయ పక్షములన్నియు నూతన విధానము నవలంబించవలెననియు, ప్రభుత్వమువారు దౌర్జన్యకార్యములకు శిక్షింపబడని రాజకీయ ఖైదీలనందరిని వదిలివేయవలెననియు కోరుచు భారతదేశమందున్న బ్రిటిషు మిషనరీలు ప్రకటన చేయుచున్నారు,

బొంబాయి, జూలై 13:—

రాజకీయ సమస్యా పరిష్కారమునకై నూతన ప్రయత్నములు గావించి రాజీ పరచవలెని భారతదేశము నందలి అన్నిపార్టీల వారిని హృదయపూర్వకముగా కోరుచు భారతదేశము నందు నివసించుచున్న మిషనరీలు చాలా మంది ప్రకటన గావించియున్నారు. దౌర్జన్యకార్యములకు శిక్షింపబడని రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయు విషయమై ఇండియా ప్రభుత్వమువారాలోచింపవలెనని గూడ ప్రకటనలో సంతకము చేసినవారు కోరుచున్నారు. ప్రకటన ఈ క్రింది విధముగా నున్నది:—

రాజకీయ స్థితిగతులను గూర్చి అభిప్రాయము తెలుపుటకవసరమని భారతదేశము నందలి వివిధమతములకు జెందిన బ్రిటిషు మిషనరీలమగు మేము తలచితిమి. మేము పార్టీ రాజకీయములలో పాల్గొనువారము కాము. రాజకీయ విషయములలో క్రైస్తవులకు భిన్నాభిప్రాయములుండు నవకాశము కలదని మేము గ్రహించుచున్నాము. అభిప్రాయభేదము లున్నవని గూడ మే మెరుంగుదుము. బ్రిటిషు మిషనరీలందరిపక్షమున మాట్లాడుటకు మాకు అధికారము లేదని యిందు మూలకముగా మేము స్పష్టము చేయుచున్నాము. ఐనను మా యభిప్రాయములే చాలామందికి కలవని నమ్ముటకు కారణము కలదు.

సమాలోచనపద్ధతికి స్వస్తి

స్వతంత్ర భారతదేశమునకు తగిన రాజ్యాంగవిధానమును నిర్మించుకొనుహక్కు భారతదేశమునకు కలదని అధికారరీత్యా ప్రకటింపబడినను, ఈ ఆశయసిద్ధికై ప్లానులు తయారుచేయు నిమిత్తమై మిత్రభావమున సమాలోచనలు, చర్చలు జరుపు పద్ధతికి స్వస్తి చెప్పినందుకు మాకు ఆందోళన కలిగినది. ద్వేషము, అవిశ్వాసము అత్యధికసంఖ్యాకుల మానసములనావేశించియున్నవి. గత కొలదిమాసములలో జరిగిన సంఘటనలకు బాధ్యత వీరిదనిగాని, వారిదనిగాని నిర్ణయించుటని మాదిగాదు. ఐనను, మరల సుహృద్భావము నెలకొల్పుటకును, భారతదేశమునందలి అన్నివర్గములవారికి అంగీకారమగు ఒడంబడికకు దుర్భుటకును మాకు చేతనైనంత సహాయముచేయుట విధి యని తలచుచున్నాము.

అన్నిపార్టీలవారు సమావేశం కావలెను.

భారతదేశమునందలి ఉత్తములతో స్వదేశపక్షపాతులయిట్టి ఒడంబడికకు అవకాశము లుండునని నమ్ముచున్నాము, కావున, సమస్యా పరిష్కారమునకై సంపూర్ణముగా నూతనమగు పద్ధతుల నవలంబించు టవసరమని అన్నిపార్టీలవారు అంగీకరింపవలసియున్నది. తమ విభేదములను తొలగించుకొను నిమిత్తమై వారు నిరంతరముగా సభలు, సమాలోచనలు జరుపుటకు యిష్టపడవలెను. ఇది చెంక్కటే పరిణామపద్ధతి. ఇది మొక్కటే ప్రయోజనకారి యగుపద్ధతి.

బ్రిటనుపై ఆరోపణలు

భారతదేశమునకు స్వపరిపాలన మొసంగయెట్టి స్కీము ను అంగీకరించుటద్వారా బ్రిటనుకు లేదను ఆరోపణ చాలామందిచే గావింపబడుచున్నది. ముఖ్యముగా (1) భారతదేశమునకు బ్రిటను చేసిన వాగ్దానములు అస్పష్టము గానూ, సందిగ్ధముగానున్నవనియు, (2) ఇదివరలో గావింపబడిన వాగ్దానములు విశ్వసనీయములు కావని అనుభవమువల్ల స్పష్టమైనదనియు ఆరోపణలు చేయుచున్నారు. మొదట్టిదాని విషయమున, స్పష్టముగా లేవని తమకు తోచిన విషయములను స్పష్టపరుపవలెనని బాధ్యతగల పార్టీల నాయకులు ప్రభుత్వమువారిని కోరవలెనని మేము సూచించుచున్నాము. రెండవ ఆరోపణ విషయమున, భారతస్వపరిపాలన విషయమై 1908 సం॥ లగాయతు బ్రిటిషు ప్రభుత్వమువారు గావించిన వాగ్దానములను వారెట్లు చెల్లించిరి, చెల్లించకపోయిరి అను విషయములను మరల నిష్పక్షపాతముగా విచారించుట చాలా ప్రయోజనకారి యని తలచుచున్నాము. ఇకముందు, భారతదేశమునకు విస్పష్టముగా గావింపబడిన వాగ్దానములను బ్రిటిషు ప్రభుత్వము భగ్నముచేయ వీలులేకుండ, బ్రిటిషు ప్రజాభిప్రాయము, ప్రపంచ ప్రజాభిప్రాయము చేయు ననుట స్పష్టము.

రాజ్యాంగవిధాననిర్మాణము

నూతనరాజ్యాంగవిధాన నిర్మాణ సన్నాహములను సైతము యుద్ధానంతరము వరకు ఆపివేయుటవల్ల భారతదేశములో చాలా అసంతృప్తి ప్రబలినది. నూతన రాజ్యాంగ నిర్మాణమునకై క్రిప్సుప్రణాళికలో సూచింపబడిన ప్రజాప్రతినిధిసంస్థను యిప్పుడు సమావేశపరుపవలసియున్నది. ఈ సంస్థ నిర్వహించు పనులకు ప్రభుత్వమువారు అన్ని విధముల తోడ్పడి, ప్రోత్సాహ మొసంగవలెను. ఈసంస్థలో పాల్గొని నిరాకరించుటకు వ్యక్తులకును విభిన్న పార్టీలవారికిని యెట్టి సాకు లేకుండ చేయుటకై ఈ సంస్థ భావిరాజ్యాంగ విధానమునకు సంబంధించిన అన్ని విషయములను చర్చించి నిర్ణయములు గావించునదియు, ఏసమస్య విషయమునను యినివరకే నిర్ణయము గావింపబడెనని యూహింపజనదనియు స్పష్టముగా ఎట్టి అనుమానములకు, సంశయములకు అవ్యవములేకుండా ప్రకటింపవలెను.

యుద్ధప్రయత్నములకు తోడ్పడును

ప్రజలయొక్కయు, రాజకీయపార్టీల నాయకులయొక్కయు, ప్రభుత్వమువారియొక్క దృష్టి నాకర్షింపగలకును నమ్ముకము

(4 పేజి చూడుడు)

రా. సీ. క్షామనిధికి కాకినాడలో రు2500లు

సర్ విజయా సంచార క్రమం

కాకినాడ, జూలై 14:—

నిన్న సాయంకాలం సిరాపురం రాజా కాలేజిభవనంలో విద్యార్థులసభ జరిగింది. ఈ సభకు పెక్కువందలమంది విద్యార్థులు వచ్చారు.

రాయలసీమ కరువు నిధికి ధనము సియ్యవలెనని కోరుకు యీ సభలో సర్ విజయగారు వుపన్యసించారు. ఈ కళాశాల విద్యార్థుల పక్షమునను ఈ పొధ్యాయులపక్షమునను ట్రస్టీలకు బొన్నుసామి అయ్యరుగారు యీ నిధి నిమిత్తం సర్ విజయగారికి 100 రూపాయిలను సమర్పించారు. ఈనిధికి ధనము నిస్తామని మరికొందరు కూడా వాగ్దానంచేశారు.

విద్యార్థిసీ సమాజంవారు 40 రూపాయిలు

తరువాత సర్ విజయగారు విద్యార్థిసీ సమాజంవారి కార్యాలయానికి వెళ్లారు. శ్రీమతులు జేసుగంటి పాపాయమ్మ, కోకా కృష్ణవేణమ్మగార్లు యీ సమాజం పక్షమున యీ నిధి నిమిత్తం సర్ విజయగారికి 40 రూపాయిలను సమర్పించారు.

ఈనిధికి కాకినాడనగరంలో మొత్తం 2500 రూపాయలు లభించాయి.

విందు

పైడా వెంకటనారాయణ జమీందారుగారి భవనంలోనే సర్ విజయగారికి బసయేర్పరిచారు. జమీందారుగారు సర్ విజయగారికి అతిథ్యమును యిచ్చారు. సర్ విజయగారి గౌరవార్థం జమీందారుగారే నిన్నమధ్యాహ్నం మిక్కిలి ఘనమైన విందు చేశారు ఈవిందుకు చాలామంది ప్రముఖులు వచ్చారు.

రామచంద్రపురం ఆలమూరు

సర్ విజయ, ప్రభృతులు నేడు దయమున మోటారుకారులో కాకినాడనుంచి రామచంద్రపురం వెళ్లారు. అక్కడనుంచి ఆలమూరు వెళతారు. (స్వ. వి.)

బియల్‌గిరాడ్ వద్ద రష్యను పునరాక్రమణ

జర్మనుల ఎత్తులు విఫలమయ్యెను

లండను, జూలై 13 — మాస్కోలోని రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఓరెలు కుర్స్కు రంగంలో జర్మనులు దండయాత్ర సాగించుచున్నారు. జర్మను సీన ఆపట ఇంకా కేంద్రీకరింపబడుచున్నది. నిన్నటిదినము దళములకొలది జర్మను సైన్యపుటాంబులు రష్యను సైనికస్థావరములమీద బాంబులు వేయసాగెను

కాని జర్మనులు ఇప్పుడు తక్కువ టాంకులతో దండెత్తి వచ్చుచున్నారు. గత 6 దినములకంటె ఇప్పుడు జర్మనుసైనికోద్ధతి తక్కువగా ఉంది.

ఇజ్వేషియా అను రష్యనుపత్రిక ఇట్లు వ్రాసెను:—

బెల్గ్వేడు పురుల సమీపప్రాంతములలో గత 5 దినములలో పోరాటం తీవ్రంగా జరుగుచున్నది. నిన్నటిదినం జర్మనులు పాల్గొనిన పోరాటంలో చాలా నష్టపడిరి. నిన్న వారిదాడి చాలా నిస్సారంగా దుర్బలంగా ఉంది. అందువల్ల జర్మనులు వెనుకకు తగిమ వేయబడిరి.

దీనినిబట్టి చూడగా జర్మనుల వ్యూహములు యెత్తులు కొన్ని విఫలమయ్యెనని స్పష్టమగుచున్నది.

రష్యనులు పోగొట్టుకొన్న ప్రదేశములను తిరిగి ఆక్రమించిరి

గత కొలదిదినములలో బియాల్గ్రాడు ప్రాంతంలో రష్యనులు గోల్పోయిన స్థానములను తిరిగి ఆక్రమింపగలిగిరి.

రెడ్‌స్టార్ అను రష్యనుపత్రిక యిట్లు ప్రకటించెను:— ఒక జర్మనుపటాలము ఇరువైపుల జెనుకకు పోయెను. కాని తిరిగి ముందుకు వచ్చి యథాపూర్వస్థానములను ఆక్రమించుకొనెను.

బియాల్గ్రాడువద్దగాని, ఓరెలు కుర్స్కు రంగంలోగాని నిన్న జర్మనులు ఎంతప్రయత్నించినా, ముందుకు పోజాలకపోయిరి.

జర్మనులు ఉపయోగించెడి హైగరు టాంకులకంటె రష్యనుల కె. వి. టాంకులు ఎక్కువ బలమైనవని రెడ్‌స్టార్ పత్రిక వ్రాయుచున్నది.

బియాల్గ్రాడురంగంలో ఉన్న జర్మను టాంకులలో నూటికి 30 వంతు హైగరు టాంకులైయున్నవని ఇజ్వేషియా పత్రిక వ్రాయుచున్నది.

రష్యాకు అమెరికనువిమానాలు

లాస్ ఏంజెల్సు, జూలై 13:—

అమెరికా ప్రభుత్వపు విమానదళ శాఖాధిపతియగు జనరలు హెప్సీ హెప్, అర్నల్డుగారు పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పిరి.

రష్యాకు అమెరికనువిమానాలు ప్రతి మాసమున్నూ చాలా సప్లయి చేయబడుచున్నవి. చైనాకు కూడా అదేవిధంగా సప్లయి చేయబడుచున్నవి. చైనాకుకూడా ప్రతి మాసమున్నూ సప్లయి చేయబడుతున్నవి.

పిలైనంత త్వరలో చైనాలో సమర్థమైన విమానదళమును మనము ఏర్పాటు చేయవలెను. అన్నిరంగాలలోను సమానమైన సైనికబలమును మనము చేర్చుకొని అన్నిరంగములను సమన్వయించుకోవలెను.

రెగూ, అగస్టు నగరాలు మిత్రసేన లాక్రమించినవి

సార్డినియాపై మిత్ర విమానదాడి

మిత్రులకు సిసిలీ ప్రజల సహకారం

లండను, జూలై 13:—

సిసిలీలో నావికాకేంద్రమగు అగస్టదేవు నగరమును, రెగూనగరమును, సారాక్యుజుకు 8 మైళ్లు దూరమునన్నన్న ప్లాన్సిడ నగరమును మిత్రసేనల వశమైనట్లు అనధికారరీత్యా వార్తలు వచ్చినవి, గాని మిత్రమండలి ప్రధాన సైనికకేంద్రము వారి వార్తలను ధృవపరచలేదు.

రెగూన అగస్టనగరాలు ఆక్రమణ

రెగూన అగస్టనగరాలు మిత్రసేనల స్వాధీనమైనవని అధికార ప్రకటన గావింపబడినది.

ఇటలీసేనాని ఖయిది

ఇటలీకోస్తా డివిజను సేనాని జెనరలు చేరక్ గారు ఖైదీగ పట్టుకోబడినరని వార్త వచ్చినది.

కటానియాలో బ్రిటిషుసేనలు

లండను, జూలై 15:—

కటానియానగర సముద్రప్రాంతాన మిత్రసేనలు దిగినవని అధికారప్రకటన గావింపబడినది.

జర్మనీ రేడియో వార్త

మిత్రసేనలు అగస్టనగరమునుమీదుగ కటేనియా పైపునకు పోవుచున్నవని జర్మనీ రేడియో ఒక వార్త ప్రకటించుటచే అగస్టనగరము మిత్రసేనల వశమైనట్లు ఊహించవచ్చును. కాటేనియాప్రాంతాన బ్రిటిషు సేనలు కూడ దిగినవని ఆక్సను రేడియో వార్తలు తెలుపుచున్నవి.

ఫ్లారిడా మిత్రసేనల వశమైనదనియు, మిత్రసేనలు అగ్రిగెంటో పైపుకు పోవుచున్నవని అబ్జిర్వర్సు రేడియో ఒకవార్త ప్రకటించినది.

శత్రుసేనల ప్రతిఘటన

ఇప్పటికి సిసిలీలో దాదాపు 500 మైళ్లు విస్తీర్ణము గల ప్రదేశము మిత్రసేనల వశమైనది. అగ్రిగెంటోనగరమువద్ద ఉభయ పక్షములసేనలకు తీవ్రపోరాటము జరుగునని చెప్పవచ్చును. శత్రుసేనలు ఈప్రాంతమునకు అధికముగ చేర్పబడుచున్నవి. మిత్రవిమానాలు ఈ ప్రాంతముపై తీవ్రమగుదాడులు సలుపుచు శత్రువులను చీకాకుపరచుచున్నవి.

ఇటలీసేనల పరాజయం

సేలూనగరానికి తూర్పుదిక్కున ఉభయ సేనలకు దారుణమగు పోరాటము జరిగిన దనియు టాంకులతో ఇటలీసేనలు మిత్రసేనలను ఎదిరించవలనియు కాని అధికమగు నష్టముతో శత్రుసేనలు తరుమగొట్టబడి ననియు ఒకవార్త వచ్చినది.

విమానదాడులు

నిన్నటిదినమంతయు మిత్రవిమానదాడులు పలికి శత్రువుకు అపారమగు నష్టము కలుగజేసినవి. శత్రుసేనలకు మోటారులారీలకు అధికమగు నష్టము కలిగినది. 12 వ తేదీ రాత్రి జెనోవా, రెగియో, సాంగియోవాని నగరాలపై బాంబులు వేయబడెను. సిసిలీలో మరికొన్ని విమానాశ్రయాలు కూడ బాంబులకు గురియయ్యెను.

మిత్రసేనలు సప్లయిలు గల నావలను శత్రువిమానాలు ఎదిరించినవిగాని మన విమా

(2 వ పేజి చూడుడు)

చైనాలో ఫ్రెంచిప్రభుత్వ ప్రతినిధివర్గం

విచిప్రభుత్వ సంబంధం వదలుకొన్నారు

చుంకింగు, జూలై 13.—

చైనాలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులగు జీన్‌పాల్ బాన్కోగారు విచీప్రభుత్వంతో తమ సంబంధమును వదలుకొని, ఉత్తరాఫ్రికాలో నిన్నటి అల్జీర్సులో ప్రతిష్ఠింపబడిన స్వతంత్ర ఫ్రెంచిప్రభుత్వ వర్గమునకు లోబడియుండుటకు అంగీకరించుచున్నవని నేడు చైనాప్రభుత్వ విదేశాంగ కార్యాలయాధికారులకు తెలియజేసిరి. జీన్‌పాల్ బాన్కోగారుత్వరలోనే చైనానుండి అల్జీర్సుకు రావలసినదిగా అల్జీర్సులోని స్వతంత్ర ఫ్రెంచివర్గమువారిచే ఆహ్వానింపబడినారు. త్వరలోనే అల్జీర్సుకు పోవుచున్నారు.

ఇంగ్లాండుపై జర్మను విమానదాడి

లండను, జూలై 13:—

ఇంగ్లాండు తూర్పుకోస్తా ప్రాంతంమీద గతరాత్రి శత్రువిమానాలు దాడిజేసి బాంబులువేసెను. పెక్కుమంది జనులు మరణించిరి. 8 వారముల క్రిందట యీ ప్రాంతంమీద శత్రువిమానదాడి జరిగింది. తిరిగి నేడు జరిగింది.

ఒక నర్సుమీదను ఒక సినిమాహాలు మీదను కొన్ని పట్టికలు భవనములమీదను ఒక పూపుమీదను బాంబులు వేసిరి. వానికి చాలా నష్టం కలిగెను. శాస్త్రిశులు నివసించే ఇంట్లో మీద బాంబులుపడి విధ్వంసమైనవి.

ఫ్రాన్సు ఉత్తరకోస్తాపై మిత్ర విమానదాడి

లండను, జూలై 13:—

ఫ్రాన్సు ఉత్తరకోస్తాలోని యంత్రాగారములమీదను, రహదారి శిక్షణములమీదను సోమవారం పట్టపగలు మిత్రవిమానాలు చాలా బాంబులు వేసెను.

హాలండు కోస్తావద్ద నీటిగనుల నిర్మూలన నావయొక్క జర్మనులకు ఎంతనష్ట కన్పించగ దానిమీదకూడా బాంబులు వేయబడెను.

సోమవారం రాత్రి బ్రిటిషు బాంబరు విమానాలు అనేకము ఇంగ్లాండుకోస్తాదాటి పోవుచుండెను.

నెం. 16.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ ఆఫీసు, బొంబాయి.

12 జూలై 1943.

నోటిఫికేషన్

ఇందుమూలమున తెలియపరచునదేమనగా బ్యాంకుయొక్క 9-వ సాలుపరిజనరల్ మీటింగు 1943 సం॥ ఆగస్టు 9-వ తేదీ సోమవారము సాయంత్రము 3 గంటలకు (స్టాండర్డు టైము) కలకత్తా సెంట్రల్ బ్యాంకింగ్ స్ట్రీటు నందలి రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియాయం ఆఫీసునందు జరుగును. సదరు మీటింగులో దిగువ కార్యక్రమము జరుపబడును.

(1) 1943 సం॥లు జూన్ 30-వ తేదీ వరకు బ్యాలెన్సు షీటు, సంవత్సరములో బ్యాంకుయొక్క లాభనష్టముల లెక్కలు, ఆడిటర్లు రిపోర్టు చదివి, విచారించబడును.

(2) ఆడిటర్లు యెన్నుకొనబడి వారి పరిమానము నిర్ణయింపబడును.

ఈ సందర్భములో ఏలెక్షన్ రెస్యులేషన్ 10 ఏ (i) ప్రకారము తెలియజేయునదేమనగా, మీటింగులో దిగువ తీర్మానములు ప్రతిపాదింపబడుతున్నట్లు మూడు నోటీసులు వచ్చియున్నవి.

1. (i) "కిసైరసుచున్న ఆడిటర్లను 1943-44 సం॥లకు తిరిగి నియోగించుట నోటు చలామణి హెచ్చింపందువల్ల పని యొక్క బరువుచేతను, వారి శిబ్బంది నిర్వహణ వ్యయములు పెరిగినందువల్లను, మీటింగులలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, షేరుహోల్డర్లకు ఉచితమని తోచినంత ఆర్థిక పరిమానము ఆడిటర్లకు నిర్ణయించవలెను."

(ii) "ఆడిటర్లకు యీ హెచ్చువేట్లు ప్రకారమే 1942-43 సం॥లకు పరిమానము చెల్లించవలెను."

2. "ఆడిటర్లకు ఒక్కొక్కరికి రు 5,000/-ల చొప్పున పరిమానము హెచ్చింపవలెను."

3. "ఆడిటర్లకు ఒక్కొక్కరికి రు 6,000/-ల చొప్పున పరిమానము హెచ్చింపవలెను."

సి. డి. దేశ్‌ముఖ్,

డెప్యూటీ గవర్నరు.

MATRIMONIAL

మంచి ఆస్తికలిగి గవర్నమెంటు ఉద్యోగములో నెలకు రు 200 లు సంపాదించుచున్న ఒక తెలగకులస్థుని (widower) వివాహమాడుటకు అందవతియై యింగ్లీషు చదివి సుమారు 25 సం॥ములుగల ఒక ఆంధ్ర తెలగకన్యక కావలెను. వివరములకు:— బాక్సు నెం. 805 c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

ప్రకటన

బెంగుళూరు ప్రావిడెంటు ఇన్సూరెన్సు కార్పొరేషను లిమిటెడ్.

(స్థాపితము : 1939)

హెడ్డాఫీసు :-"ఏషియాటిక్ బిల్డింగ్సు" బెంగుళూరు సిటీ.

ధారాళమైన షరతులపైనను, వంశపారంపర్యమైన కమీషను పద్ధతులపైనను ఇండియాలో అంతటా మేము ఏజెంట్లను నియమించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము. వారు నెలకు సుల భంగా రు. 100/-లు సంపాదించుకొనవచ్చును. మానవసేవ చేయదల్చినవారికి, దేశం యొక్క ఆర్థికస్థితిని అభివృద్ధి చేయగోరువారికి యిది దివ్యమైన తరుణం. ఎందుకనగా, ఈ పాలసీలు అందరికీ తగియుండును.

పింగళి వెంకట్రామారెడ్డిగారు,

డైరెక్టరు:—1. ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు సిటీ. 2. బొంబాయి లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి. 3. ది యూనియన్ లైఫ్ లిమిటెడ్, బొంబాయి. 4. మినర్వా మిల్సు లిమిటెడ్, బెంగుళూరు. 5. మైసూరన్ మిల్సు లిమిటెడ్, బొంబాయి. 6. జాండ్ సుగర్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి. 7. సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి. 8. ఈస్ట్రిన్ బంకరర్సు (ఇండియా) లిమిటెడ్, బొంబాయి. 9. ఈస్ట్రిన్ బంకరర్సు (బర్మా) లిమిటెడ్, బొంబాయి. 10. నరోత్తం లిమిటెడ్, బొంబాయి. 11. కోఆపరేటివ్ డొమినియన్ బ్యాంకు లిమిటెడ్, హైదరాబాదు. (డక్కన్) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అడ్వయిజరీబోర్డునందు సభ్యుడు, దేశముఖ్, జనిమాంబారు, బ్యాంకరు, అవరకి సెమన్సు జడ్జి, హైదరాబాదు (డక్కన్) చైర్మను.

హెచ్. వెంకటరామయ్యగారు,

డివిజనల్ సూపరింటెండెంటు, ఏషియాటిక్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బెంగుళూరు సిటీ. మాసేజింగ్ డైరెక్టరు.

ఈ కార్పొరేషన్ యొక్క ముఖ్యాంశాలు

1. ఇన్సూరెన్సు చట్టం ప్రకారం మైసూరు, బ్రిటిష్ ప్రభుత్వాలవద్ద డిపాజిట్లు చేయబడినవి.

2. బలమైన పలుకుబడిగల డైరెక్టరేటు, 18 సం॥ముల అనుభవము గల డైరెక్టరు యొక్క నిర్వహణము.

3. ఆంగ్లో రైటు చేయబడిన వ్యాపారం 7 లక్షలు పైగా కలదు. ప్రతినిధులు 400 మందికి మించియున్నారు.

4. జీవితఫండు 135% కు మించినది.

5. జీవితమంతపు, జాయింటు లైఫ్ యెండోమెంటు, క్రింద మెడికల్ పరీక్షతో రు. 200/- 300/- 400/- 500/-ల పాలసీలు జారీచేయబడును. రు. 25/-ల పాలసీలు గూడ కలవు.

ఇతరవివరాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.

రూ. 1,000 లు పందెము

అద్భుతపరిశోధన

మాజిక్ ఉంగరము

ఈ ఉంగరము కనికట్టువిద్య ఆధారంగా వేసుకొని తయారుచేయబడినది. ఈ ఉంగరం దుష్టగ్రహాల బారినుండి తప్పించి, రోగాలు మొదలైన అపాయాలనుండి కాపాడుతుంది. మిమ్మల్ని ద్వేషించేవారు కూడా మీరంటే అతిఆప్యాయంగా ప్రేమించేటట్లు, కోర్టువ్యాపారాల్లో జయం కల్గి మితిలేని ధనమార్జించగలరు. అది మీకు కేవలం ఒక అంగరక్షకుడు. E(2-85)

వెల 1-కి రూ. 1/15/-, రూ. 5/-లకు 8, రూ. 18/-లకు 18. పోస్టేజి ఫ్రీ.

గుణ మివ్వనిచో వెల వాపసు.

EASTERN ARTS ACADAMY, P. B. 330. LAHORE.

రమణవిలాసిని

సిద్ధమును గట్టివరవి, ధారణశక్తిని వృద్ధిచేసి సంతోషముతో బ్రతుకొందురు పరమపావనం. రూ. 1/- మందరమందార ఫార్మసీ, 184 పైకానాబజారు, మద్రాసు.

అమ్మకపు — కారరపట్టి వెంకట్రేశ్వర్లు.

అనంతశ్రీనివాసము:—పై. సాంబయ్య, బజ్జిపేట.

అనకాపల్లి:— కే. యం. పార్థసారథి.

తిరుపతి:— [illegible]

గంటలపంచాంగం

స్వభానుసం॥ ఆషాఢ శు॥ త్రయోదశి 1943 సం॥ జూలై 15 గురువారం

సూ॥ త్ర రా 12-12 జ్యేష్ఠ మ 3-36 క్షణం రా 11-10 ల 12-41 కు.

శు॥ చతుర్దశి జూలై 16 శుక్రవారం

సూ॥ చతురా 10-1 మూల మ 2 20 క్షణం ఉ 12-49 ల 2-20 కు. దక్షిణాయన పుణ్యకాలం.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి

బుధవారము

క్రొత్త నేరాన్వేషణశాఖ

ప్రత్యేకముగ నొక కొత్త పోలీసు దళము నేర్పరుచుటకు అధికారమును కల్పించుకొనుచు భారతప్రభుత్వమువారు రిపు డొక ఆర్డినెన్సును ప్రకటించిరి. కేంద్రప్రభుత్వశాఖలకు సంబంధించిన ఏదేని ప్రత్యేకమగు నేరమునుగాని, లేక కొన్ని తరగతుల నేరములగాని అన్వేషించుకార్యమీ పోలీసుశాఖకు అప్పగింపబడునట. ఈ పోలీసుశాఖయందలి అధికారులు బ్రిటిషు ఇండియాయందెచటనైనను గూడ, రాష్ట్రీయ పోలీసుశాఖోద్యోగులవలెనే నేరపరిశోధనల జరుపవచ్చును.

కేంద్ర ప్రభుత్వమువారి రిజర్వరకును నేరపరిశోధనలకు రాష్ట్రీయ పోలీసుశాఖలపై నాధారపడుచున్నారు. ఆ పద్ధతినివదలి, ప్రత్యేకముగ నిట్టి కొత్త నేరాన్వేషణశాఖ నేర్పరుపవలసిన అవసరమేమిటో ప్రభుత్వమువారు చెల్లడింపలేదు. ఏయే తరగతుల నేరములు ఈ ప్రత్యేకశాఖ కప్పగింపబడునో గూడ నిర్వచింపలేదు. కాని సంగ్రామారంభమునుండియు, ప్రజల నిత్యజీవితమునకు సంబంధించిన విషయములందును, వ్యాపార వ్యవహారములయందును ప్రభుత్వమువారు దినదినమువిధించుచున్న కొత్తకొత్త విధి నిషేధములవలన కొత్తనేరముల సంఖ్యగూడ అనంతముగ హెచ్చిపోవుచున్నదనువిషయము ప్రతివారికిని దెలిసినదే. ఒక్క "ఇండియా రక్షణచట్టము" క్రిందనే అసంఖ్యాకములగు నేరములు సృష్టింపబడినవి. ఉదాహరణకు, లైసెన్సు లేకుండ, కొంత పరిమితికి మించిన బియ్యమునుగాని ధాన్యమునుగాని నిలువయుంచుకొనిన నేరము, విక్రయించుట నేరము. నిలువసరకుల గురించిసరియగు వివరముల దెలుపకపోవుట నేరము. ఇవిగాక, కేంద్రప్రభుత్వశాఖలు కోట్లకొలది విలువగలసామాన్యమునెత్తించి ప్రతిదినమును పలురకముల వస్తుసామగ్రిని ఆయుధపరికరములను కొనుచున్నవి. ఇట్టి సందర్భములలో అధికారులయందు లంచగొండితనము నిర్బంధించుటకు చాల అవకాశములు లేర్పడుచున్నవి. వీని నరికట్టుట కిట్టి శాఖ యెంతయు ననవసరము.

శాంతిసమయములలో కంటె, సంగ్రామసమయములలో లంచగొండితన మధికముగ వ్యాపించును, గత మహాసంగ్రామమున గూడ ఇట్టి నిదర్శనములు చాల గలవు. 1918 లో కలకత్తాయందు శ్రీ చిత్తరంజనదాసు వారించిన "మూవిసన్సు బిల్లు" దగాకేసు నింకను ప్రజలు మరచియుండరు. ఇటీవల అస్సాము మంత్రులలో నొకరొక సభయందు ఆహారధాన్యనిబంధనల గురించి ప్రసంగించుచు, లంచగొండితనము విరివిగ వ్యాపించియున్నదనియు, తానైనను రు 500 లంచము వచ్చునో ఆకర్షణకు గురిగాక ఎంతకాలము నిగ్రహించుకొనగలనో చెప్పజాలననియు పల్కెను. సింహళమున శాసనసభ్యులలో ఆర్గురపై నేటీవల లంచమును పుచ్చుకొనిరను ఆరోపణలు గావింపబడెను. దీర్ఘమగు విచారణానంతర మాయారోపణలు నిజమేనని ఋజువై, ఆ యార్గురు సభ్యులునుగూడ తమ పదవులకు రాజీనామాలొసగవలసి వచ్చెను. తిరువాన్కూరు సంస్థాన ప్రభుత్వము ప్రజలకు గావలసిన బియ్యపుకొనుగోలు విక్రయములు పనిని నిర్వహించుటకు నియమింపబడిన ఉద్యోగులలో కొంతమందిపై లంచగొండి నేరము లసంఖ్యాకములుగ వచ్చెను. వానిని పరిశీలించి సంస్థాన ప్రభుత్వమువారు ఒకేసారిగ నూరుమంది ఉద్యోగులపై నేరములు నారోపించి, బహిరంగ విచారణకు ఉత్తరువు గావించిరి. ఆ విచారణ ఫలితములు తెలువరకును వారిని తాత్కాలికముగ పనినుండి తొలగించిరి. భారతప్రభుత్వ శాఖలయందును రాష్ట్రీయశాఖలందును నున్న ఉద్యోగులపై ఇట్టి హృదయదౌర్బల్యమున కతీతులని ఎవరును చెప్పజాలరు. కనుక, కేంద్రప్రభుత్వమువా రిట్టి నేరముల నన్వేషించు కార్యమును కొత్తగ నియమింపబడు పోలీసుశాఖ కప్పగించుచో అధికారదుర్వినియోగమును కొంత వరకైనను అరికట్ట గల్గుదురు.

ఈ పోలీసుదళమును కేంద్రప్రభుత్వశాఖలకుమాత్రమే ఏల పరిమితమొనర్పవలెనో దెలియకున్నది. ఇండియారక్షణచట్టముక్రింద కేంద్రప్రభుత్వము కల్పించుకొనిన అధికారములలో చాలభాగము, రాష్ట్రీయప్రభుత్వపు ఉద్యోగశాఖల ద్వారా అమలు జరుపబడుచున్నవి. వీనిలో - రాష్ట్రీయాధికారు లిపుడు చలాయించుచున్న ఆహారధాన్యముల కొనుగోలు అధికారములును, ఎగుమతి దిగుమతి విక్రయములకు అనుమతిపత్రముల నొసగు నధికారములు ముఖ్యమైనవి. ఈ రాష్ట్రమునగాని ఇతర రాష్ట్రములయందుగాని ఈ పనులకు నియమింపబడిన అధికారులందరు లంచముల ఆకర్షణకు గురిగాకుండ, సక్రమముగనే వ్యవహరించుచుండిరని చెప్పుటకు వీలు లేదు. ఇట్టివిషయములలో నేరముల నారోపించి వానిని ఋజువుచేయు భారమును ప్రజలు తమంతగ తామే వహించుట అసాధ్యమగునని. కనుక పరిపాలనాయంత్రము మలిన పంకిలమైపోకుండ సంరక్షించుటకుగాను ప్రభుత్వమువారు తమంతగ తామే, లంచపు నేరాన్వేషణలను ఇట్టి ప్రత్యేక పోలీసుశాఖకు అప్పగించి, అధికారుల హెచ్చరికయుండుచుచో ఇట్టి ప్రత్యేకశాఖ సార్థకమగును.

రేషనింగు

మేయరు అభిప్రాయం

మదరాసు, జూలై 14:—

మదరాసు మేయరు పి. తాండులింగ మొదలియారుగారు యిట్లు వ్రాస్తున్నారు:-

నేను మదరాసునగరంలో బియ్యం రేషనింగునకు అనుకూలంగా నున్నానని కొందరభిప్రాయపడుచున్నారు. అది పొరబాటు. తగినంత సరకుండి అందరికి సరిగా పంపకం జరిగే లేర్పాటు లుండినచో రేషనింగు అవసరమనియే నా అభిప్రాయం. రేషనింగు అమలు జరిగినే ప్రజలు భీతిచెంద నవసరం లేదని మాత్రం నేనొక సభలో చెప్పియుంటిని.

ధాన్యం ఉత్పత్తి అయేచోట నుండి ప్రభుత్వంవారే సరకంతా తీసుకొని తమ గిడ్డంగులలో నుంచి మధ్యవర్తుల లోకు వ్యాపారస్తుల చిక్కులేకుండ చిల్లర వ్యాపారస్తులకు ప్రభుత్వంవారే పంచాలని నేను ప్రభుత్వంవారికి సూచించితిని. ట్రిప్లికేను లోను తన సభ్యులకు మాత్రం అమ్ముకొనే టట్లు చేయవచ్చును.

భా. పత్రికా సంపాదకుల స్థాయిసంఘం

దేవదాసుగాంధికి అభినందనం

బొంబాయి, జూలై 13:—

భారతపత్రికల సంపాదకుల స్థాయిసంఘ సభ ఎల్లుండి 15 వ తేదీ మధ్యాహ్నం వంటి గంటకు బొంబాయిలో భారతీయవర్తక సంఘంవారి కార్యాలయభవనంలో ప్రారంభమవుతుంది. రాజప్రతినిధి కార్యసంఘ సభ్యులు సర్ సుల్తాను అహమదు గారు యీసభలో వుపన్యసిస్తారు. వీరివుపన్యాసం అఖిల భారతరేడియో సంఘంవారు బ్రాడుకాస్టు చేస్తారు.

సర్ సుల్తానుగారికి స్వాగతం

సర్ సుల్తానుగారు ఫ్రాంటియరు మెయిలులో యీవాళ బొంబాయి వచ్చారు. బ్రాడుకాస్టింగు కంట్రోలరు ఏ. ఎస్. బొఖారీ గారున్ను ఆల్ యిండియా రేడియో ఉద్యోగులున్ను బొంబాయి సెంట్రలు రైలు స్టేషనులో సర్ సుల్తానుగారికి స్వాగతమిచ్చారు.

పత్రికల సంపాదకులసభ కన్వీనరు జే. ఎం. సాహనీగారు కూడా ఫ్రాంటియరు మెయిలులోనే యీవాళ బొంబాయివచ్చారు. బొంబాయిలో హిందూపత్రిక కార్యాలయంలోనే సాహనీగారు కన్వీనరు కార్యాలయమును కూడా యేర్పాటుచేశారు.

చర్చనీయాంశములు

బొంబాయి ఒడంబడిక, లూయిసుఫిషరుగారి రచనలపై ఆంక్ష, కార్టూనుచిత్రాలను ప్రకటించుటకు స్వాతంత్ర్యం, వార్షికసభ తేదీల నిర్ణయం మొదలైన విషయాలను గురించి సభవారు ఆలోచిస్తారు. చర్చనీయాంశాల సంఖ్య చాలా హెచ్చుగానే వుంది.

దేవదాసుగారికి అభినందనాలు

అలహాబాదులో చెలువడుచున్న హిందూస్తాను పైత్రికపత్రికకు సంపాదకుడైన దేవదాసు గాంధిగారిమీద అలహాబాదు హైకోర్టులో దేవదాసుగారు కోర్టును ధిక్కరించారని కేసు చేయబడెను. ఈకేసులో హైకోర్టువారు దేవదాసుగారికి శిక్షనేశారు. దానిమీద దేవదాసుగారు లండనులో ప్రివికౌన్సిలులో అపీలుచేశారు. దేవదాసుగారు నిర్దోషియని ప్రివికౌన్సిలువారు తీర్పుచెప్పారు. ఇందుకు దేవదాసుగారిని అభినందిస్తు నేడు జరిగిన స్థాయిసంఘసభలో అధ్యక్షుడు శ్రీనివాసంగారొక తీర్మానములను ఉపపాదించారు. సభవారు యీ తీర్మానమును యేకగ్రీవంగా ఆమోదించారు. దేవదాసుగారు సభవారికి కృతజ్ఞతను తెలిపారు.

భారతదేశ ప్రాగ్దేశపత్రికల సంఘంవారి సభ

బొంబయి, జూలై 13:—

భారతదేశ ప్రాగ్దేశపత్రికల సంఘంవారి సభ బొంబాయి తాజమహలు హోటేలులో నిన్న దేవదాసు గాంధిగారి అధ్యక్షత్రింద ప్రారంభమయింది. ఈ వారపు సాయంకాలమునకే సభ ముగిసింది. నిన్న నేడు రెండు రోజులు మాత్రమే ఈ సభ జరిగింది.

కే. శ్రీనివాసన్, హిందూ — మదరాసు. హెచ్. డబ్ల్యు. స్మిత్తు, పైన్నుఆఫ్ ఇండియా-బొంబాయి. డబ్ల్యు. జే. బి. నాకరు, స్టేట్సుమన-కలకత్తా. ఇయాన్ స్టెఫన్సు, స్టేట్సుమన-కలకత్తా. తుషార కాంతిఘోషు, అమృతబజారు-కలకత్తా. ఎన్. సి. ఘోషు, యుగాంతరు - కలకత్తా. ఏ. హెయిన్సు, మెయిలు - మదరాసు. అమృతలాలసేతు, జన్మభూమి - బొంబాయి. ఏ. ఎల్. సోంధ్, ట్రిబ్యూను - లాహోరు. ఎస్. ఎస్. కౌనక్రానికలు - బొంబాయి. ఎఫ్. డబ్ల్యు. బస్టిను, సివిలు మిలిటరీగెజెటు - లాహోరు. వి. ఎస్. చోప్రా, పయనీరు-అలహాబాదు. ఆర్. ఎక్. గోయింకా, ఇండియను ఎక్స్ప్రెసు-మదరాసు. పి. ఆర్. శ్రీనివాసన్, స్వదేశమిత్రను - మదరాసు.

ఎస్. సదానందు - ఫ్రీప్రెసు జర్నలు, బొంబాయి-మదరాసు. ఎస్. బాసుపప్ప - హిందుస్థాను స్టాండర్డు. హెచ్. ఆర్. మొహరె - సంయుక్త కర్నాటక. కె. శ్రీనివాసను - దినమణి, మదరాసు. బి. ఆర్. సెనాతా - లీడరు, అలహాబాదు. ఎస్. శివరావు - హిందు, మదరాసు. ఆర్. కె. కరంజియ - బ్లిట్జు. ఆర్. కె. బాబూజాలా, సుజవర్త. ఎస్. పి. వాసను-ఆనందవికటను, మదరాసు. ఎస్. వి. భొఖారీ - సింగు అబ్జర్వరు, కరాచీ. ఎం. వాసుదేవు - ఈసంఘం కార్యదర్శిగార్లు మొదలైనవారు సభకు వచ్చారు.

పర్చింపబడిన అంశాలు

న్యూయుస్ప్రింటు కొరతలు విస్తారంగా కొనకపోవడం వలన సభ్యులకు కలుగుచున్న యిబ్బందులు యింకా చాలా అధికమవుతూ వుండడంవల్ల వీటినిగురించి యీ సంఘంవారు యిండియా ప్రభుత్వంవారి కిదివరకు వ్రాశారు. దానికి ప్రభుత్వంవారు జవాబు వ్రాశారు. ఈ విషయమును గురించి సభవారు సౌకర్యంగా చర్చించారు.

భారత సంస్థానాల హిందూమహాసభ

మొదటి సమావేశం అక్టోబరులో జరుగుతుంది

బెంగుళూరు, జూలై 12:—

మైసూరు హిందూ మహాసభ కార్యకర్తలు యీక్రింది ప్రకటనచేశారు:—

భారత సంస్థానాల హిందూమహాసభ మైసూరు సంస్థానాలలో బెంగుళూరుకు 200 మైళ్లు దూరంలో తుంగభద్రానదీతీరంలో వున్న షిమోగాలో అక్టోబరు నెలలో జరుగుతుంది. ఈ సభకు అధ్యక్షత వహించడానికి ఢిల్లీలో నివసిస్తున్న జగలుకిషోరు బిర్లాగారున్ను దీనిని ప్రారంభించడానికి బొంబాయిలో నివసిస్తున్న భారత హిందూమహాసభ అధ్యక్షుడు వి. డి. సావర్కరుగారున్ను అంగీకరించారు అని మైసూరుసంస్థానం హిందూమహాసభ కార్యనిర్వాహకసంఘం అధ్యక్షుడు ప్రకటించారు.

మైసూరు హిందూమహాసభ కార్యసంఘ సమావేశం

బెంగుళూరు, జూలై 12:—

మైసూరు సంస్థానం హిందూమహాసభ కార్యసంఘ సమావేశం యీవాళ బెంగుళూరులో జరిగింది. ఈ సభలో యీతీరుగా వక తీర్మానం చేశారు.

"అక్టోబరునెలలో షిమోగాలో భారత సంస్థానాల హిందూమహాసభల ప్రతినిధుల మొదటి సమావేశం జరుగనుందని ప్రకటించి వున్నాము. ఇండియాలో యేయే సంస్థానాలలో హిందూ మహాసభలు వున్నాయో ఆ సభలవారందరున్ను షిమోగా సభకు తమ ప్రతినిధులను ముఖ్యంగా పంపించవలెను. ఇప్పుడు యుద్ధంవల్ల యిండియాకు మిక్కిలి గొప్ప ప్రమాదస్థితి కలిగేలాను వుంది. సంస్థానాల అధిపతులకున్ను, ప్రజలకున్ను యెల్లప్పుడు కూడా సామరస్యం వుండవలెను. మిక్కిలి ఉపద్రవ కరమైన ప్రస్తుత సమయంలో యిట్టి సామరస్యం ముఖ్యంగా యేర్పడవలెను. గనక దీనిని స్థిరపరచడము చాలా అవసరమై వుంది.

562 సంస్థానాలలో ఎనిమిదికోట్లమంది ప్రజలు

ఇండియాలో ఉత్తరమున కాశ్మీరం నుంచి దక్షిణమున తిరువాన్కూరు వరకున్ను మొత్తం 562 సంస్థానాలు వున్నాయి. వీటిలో ఎనిమిదికోట్లమంది ప్రజలున్నారు. బ్రిటిషు ఇండియాలో అన్నిరాష్ట్రాలలోను వున్న హిందువులున్ను అన్ని సంస్థానాలలోను వున్న హిందువులున్ను అధికమయిన యిక్యమత్యమును కలిగివుండడం కూడా యిప్పుడు చాలా అవసరమే. ఇండియాలో ప్రజలందరున్నుకూడా సంపూర్ణమైన యేకీభావమును కలిగియుండవలెను. ఇండియా సంపూర్ణ స్వాతంత్ర్యం లభించవలెను. భారత రాజ్యాంగవిధానంలో సంస్థానాల భావిస్థితి నిర్ధారణకావలెను. సంస్థానాలలో అహారపదార్థల సమస్యకూడా చాలా ఆందోళనమును కలిగిస్తున్నది. ఈలాటి అన్ని సమస్యలను గురించిన్నీ యీసభలో సభ్యులందరున్నుకలసి ఆలోచిస్తారు.

నేటి సభలో కార్యకర్తసంఘమువారు షిమోగా సభకు సన్మాన సంఘసభ్యులను యెన్నుకొన్నారు. దీనికి అధ్యక్షునిగా భీమాశంకరప్పగారినిన్నీ మైసూరు సంస్థానము హిందూమహాసభకు ప్రధాన కార్యదర్శిగా బెంగుళూరులో నివసిస్తున్న జి. వి. రామాచారిగారినిన్నీ యెన్నుకొన్నారు.

పాటలప్రచారం ఆసిస్టెంటు ఆఫీసరు

బోషువాకవిగారి నియామకం

మదరాసు, జూలై 14:—

శ్రీ బి. బోషువాకవిగారు మదరాసు యుద్ధప్రచారకార్యాలయమునందు ఆసిస్టెంటు సాంగ్సు పబ్లిసిటీ ఆఫీసరుగ నియమింపబడిరి. అరవపాటలు వ్రాసే కె. ఎం. బాలసుబ్రహ్మణ్యంగారు ప్రావిషియలు ఆఫీసరుగ నియమింపబడిరి.

కొత్త సభ్యులు

మదరాసునగరంలో జరుపబడుచున్న ఆంధ్రపత్రిక సింహళంలో వెలువడుచున్న సిలోను డెయిలీ న్యూసుపత్రిక యీరెండు పత్రికలకు కూడా యీసంఘంలో సభ్యత్వం వుండవలెనను వుపపాదన ఆమోదించబడింది.

స్థాయిసంఘ సభ ప్రారంభమైంది

బొంబాయి, జూలై 14:—

భారత పత్రికల సంపాదకుల స్థాయిసంఘ సభ యీవాళ పొద్దున్న బొంబాయిలో ప్రారంభమయింది. మదరాసులోని హిందూ దినపత్రికకు అధిపతియున్ను యీ సంఘంవారి అధ్యక్షుడున్ను అయిన కే. శ్రీనివాసన్ గారు అగ్రాసనాసీనులైనారు.

స్థాయిసంఘంవారి సభ ఆఖరుసారి జరిగిన పిమ్మట చేయబడిన పనినిగురించి శ్రీనివాసన్ గారు సభలో వుపన్యసించారు. తిరువాడి కన్వీనరు తన నివేదికలను సమర్పించారు. పిమ్మట సభ్యులు చర్చించారు.

మిల్లు స్టాండర్డు బట్టలు

14 రకాలు విక్రయించబడును

మదరాసు, జూలై 14:—

త్వరలో రాష్ట్రములో పలుతావులందు విక్రయింపబడనున్న మిల్లు స్టాండర్డు బట్టలలో 14 రకాలుండును. వాటికి యీక్రిందు గరబు నిర్వయింపబడినవి:—

చొక్కాగుడ్డలు — 14 × 14 నెంబరు నూలు 38 గజాల తాను 43 అం. వెడల్పు రూ 24-11-0; 39 అం. రూ 22-7-0; 35 అం. రూ 20-2-0; 27 అం. రూ 15-9-0 20 × 30 నెంబరు 38 గజాలతాను 49 అం. వెడల్పు రూ 21; 43 అం. 18-7-0; 39 అం. 16-12-0. 35 అం. రూ 15-1-0; 27 అం. 11-10-0. 40 × 40 నెంబరు 38 గజాలతాను 49 అం. రూ 23.

పంచలు — 20 × 30 నెంబరు నూలు 49 అం. పదిగజాలచాపు రు 5-11-0. అంచు ½ అం. అంచు ¾ అం. 5-12-0.

చీరలు — 44 అం. వెడల్పు 7 గజాలజత అంచు రూ 3-11-0. 1 అం. అంచుతో రూ 3-12-0.

అన్ని వస్త్రాలు కొంచెం కోరారంగ తెలుపులో నుండును.

ఆడిటరు పరీక్షలు

ఉత్తీర్ణులైనవారు

ఈ క్రింది నెంబర్లవారు గత ఏప్రిలులో జరిగిన ఆడిటరు పర్టిఫికేటు మొదటి పరీక్షయందు ఉత్తీర్ణులైరి:—

188 245 2 3 307 278 274 164 59 157 322 165 190 12 166 162 167 170 137 62 298 139 36 319 202 141 [illegible] 204 24 184 117 42 236 55 22 152 20 33 17 26 146 52 147 209 116 19 90 318 210 211 212 214 109 4 218 25 7 277 255 299 238 257 300 268 242 280 289 294 235 250 268 303 58 104 223 120 285 8 116 29 286 308 288 282 137 21.

సంతమావులూరు రైలుప్రమాదం

80 మంది గాయపడిరి

మదరాసు, జూలై 14:—

సంతమావులూరురైలుప్రమాదంలో 21 శవాలనుపడినట్లు, సుమారు 80 మంది గాయపడినట్లు ప్రభుత్వంవారికి రిపోర్టువచ్చెను. ఇంకను రైలుపెట్టెలు ఎత్తివేయబడలేదు. అవి తీసివేసిన పిమ్మట ఏమగునోనో. రైల్వేఅధికారులు ప్రమాదకారణంగూర్చి విచారణ ప్రారంభించినట్లు తెలియుచున్నది.

మదరాసు ఇంటిపన్ను

మదరాసు కార్పొరేషనువారి ఆస్తిపన్ను 1942-43 సంవత్సరంలో మొదటి అర్ధవత్సరంతాలూకు పన్నులు ½ వంతు తగ్గించమని కోరు దరఖాస్తులను 1943 సెప్టెంబరు ఆఖరువరకు అంగుకొని విచారించవచ్చునని యు బాకీలను 1944 మార్చి లోగా వసూలుచేయవచ్చునని యు ప్రభుత్వంవారు అంగీకరించిరి.

బి. జ్యాకిరామశెట్టిగారు, సైదాపేటు బెంచికోర్టు అధ్యక్షులుగ రెండేండ్లవరకు నియమింపబడిరి.

ఉద్యోగుల మార్పులు

కె. రాజరత్నంగారు, విజయనగరం స్పెషలడిప్యూటీ కలక్టరుగ నియమింపబడిరి.

రావు బహదూరు ఎ. లక్ష్మీనారాయణరావుగారు, రోడ్లు సూపరింటెండింగు ఇంజనీరు ఉద్యోగకాలం జులయి 11 నుండి యింకో ఆరునెలలు పెంచబడెను.

తెహ్. కర్ను. ఎం. జి. ప్లాట్సుగారు ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీరు 1 నెల పాటు పొడిగింపబడిరి. వారిస్థానే టి. జె. మిర్చందానిగారు నియమింపబడిరి.

మదరాసు శాసనసభ్యత్వమునకు శ్రీ గిద్దె రంగయ్యనాయుడుగారు (ఎం. ఎల్. ఎ. సెంట్రలు) రాజీనామా నిచ్చిరి. ఆస్థానమునకు తరిగి ఎన్నిక జరుగదు.

నవ్యకళాసమితి ఆంధ్రనాటకసభ

పై సభవారు రేపు 15 వ తేదీ సాయంకాలము 6 గంటలకు విక్టోరియాపురమందిరమున సినీయు డైరెక్టరు శ్రీ వై. వి. రావుగారి సమక్షమున 'శ్రీ కృష్ణ మనశ్శాంతి' నాటకమును తెలుగులో ప్రదర్శించెదరు.

స్పెషల్ పోలీసు ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, జూలై 12:—

బ్రిటిషు ఇండియాలో సెంట్రల్ గవర్నమెంటుతాలూకు విషయాలలో జరుగబడిన నేరాలను విచారించుటకు ప్రత్యేక బాటును నిబంధించిన నియమించుటకు ఒక ఆర్డినెన్సు ప్రకటించబడింది. మామూలు పోలీసులు నుండే అధికారాలే వీళ్లకు ఉంటాయి. సెంట్రల్ గవర్నమెంటు తాలూకు శాఖలకు సంబంధించిన నేరాలేవో తరువాతనివివరిస్తారు. వీటిని స్పెషల్ పోలీసు (వార్ డిపార్టుమెంటు) వారు పట్టుకుంటారు.

సింధు అసెంబ్లీ ముస్లిం లీగు పార్టీ

మంత్రులపై విశ్వాస ప్రకటన

కరాచీ, జూలై 13:—

సింధు అసెంబ్లీలో నిన్న మంత్రివర్గానికి ప్రతికూలమైన ఒక తీర్మానమునకు అనుకూలంగా సభ్యులలో హెచ్చుమంది వోటు చేశారు. ఆ తీర్మానం నెగ్గింది. దీనిగురించి ఆలోచించడానికి యీవాళ సింధు అసెంబ్లీ ముస్లింలీగు పార్టీసభ జరిగింది.

ఈసభలో యీరీతిగా వక తీర్మానమును చేశారు.

"నిన్న అసెంబ్లీలో వకతీర్మానం ఆమోదించబడడంవల్ల నియమావళికి సంబంధించిన యెట్టి విషమస్థితియున్ను కలుగలేదు. ఈ రాష్ట్రంలో ముస్లింలీగు పట్లను అసెంబ్లీ ముస్లింలీగు పార్టీపట్లను కూడా సంపూర్ణమైన విశ్వాసమును కలిగి వున్నారు. మంత్రివర్గం మీద సమష్టిగాను మంత్రులలో ప్రతివ్యక్తి మీదను యీ సభవారికి సంపూర్ణమైన విశ్వాసంవుంది. ఈ సభవారు సంపూర్ణమైన ఐకమత్యమును కలిగి వున్నారు. నిన్నను అసెంబ్లీలో ఆ తీర్మానం ఆమోదించబడడంవల్ల దానిని రాజకీయమైన ఒక గొప్పసాధనంగా వుపయోగించుకొనడానికి ముస్లింలీగుకు ప్రతికూలులైనవారు ప్రయత్నిస్తున్నారు. ముస్లింలీగుపార్టీలో చీలికలు కలిగాయి. ఈ పార్టీవారికి మంత్రుల మీద విశ్వాసములేదు అని పేరు అసత్యమైన కల్పనలను చేసి ప్రచారము చేస్తున్నారు. ఇది సర్వాబద్ధము. భూమిశిస్తును హెచ్చించడమున కు సంబంధించిన యీ నవలను గురించి తాము యింకా చాలా బాగా ఆలోచించడానికి మరి కొంత కాలము వరకున్ను వ్యవధివుండవలెను. ఈలాటి వ్యవధివుంటేనే దీనిని గురించి తాము పూర్తిగా ఆలోచించి తమ అభిప్రాయాలను అసెంబ్లీలో తెలుపడానికి వీలుగావుంటుంది. అనే అభిప్రాయం తోనే ముస్లింలీగుపార్టీకి చేరినవారొకరు ఢిల్లీ అసెంబ్లీలో ఆ తీర్మానమును వుపపాదించారు. ఈ వుద్దేశంతోనే ముస్లింలీగు పార్టీవారు పెక్కుమంది దీనికి అనుకూలంగా వోటుచేశారు." వీరికెవరికిన్ని మంత్రివర్గం మీద సమష్టిగాను వ్యష్టిగాను కూడా అవిశ్వాసం లేదు." (ఆ. ప్రె.)

రెగూ, అగస్టా నగరాల ఆక్రమణ

(1-వ పేజీ తరువాయి)

నాలు శత్రువిమానాలను తరుమగొట్టినవి. ఈ సంఘర్షణలో శత్రువిమానాలకు అధికమగు నష్టము కలిగినది. 28 శత్రువిమానాలు 11 మన విమానాలు ఈ సంఘర్షణలో నష్టమైనవి.

సార్డీనియాపై దాడి - శత్రువికానష్టం

